తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
13 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

### కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఐదు పంచాయతీల కోసం

# పోరాటం ఆగదు

### రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి




**భద్రాచలం ఏప్రిల్ 13 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఐదు పంచాయతీల కోసం పోరాడుతూనే ఉంటానని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన భద్రాద్రి పునరేకీకరణ, విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు రాముని పాదాల చెంతకు ఎప్పుడు చేరుతామా అని ఎదురు చూస్తున్నారని, అక్కడి ప్రజలు నరక యాతన పడుతున్నారన్నారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విభజన సమయంలో భద్రాచలంను ఆంధ్రప్రదేశ్‌లో కలిపే ప్రయత్నం జరిగిందని, ఆనాడు జేఏసీ ఛలో భద్రాచలం కార్యక్రమం ఏర్పాటు చేయడంతో భద్రాచలం పట్టణం మాత్రం తెలంగాణకే మిగిలిందన్నారు. ఐదు గ్రామ పంచాయతీల సమస్యను పార్లమెంటులో ప్రసాతవించడం ఆ రాముడు నాకిచ్చిన వరమని, కేంద్రం మెడలు వంచైనా నేను సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రామ భక్తురాలిగా నేను ఐదు గ్రామ పంచాయతీల సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాడుతూనే ఉంటానని ఆమె వివరించారు.

**ఏలూరి శ్రీనివాసరావు**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు గ్రామ పంచాయతీలు భద్రాద్రి పునర్జీవంకు, తెలంగాణ అస్థిత్వంకు సంబంధించినవని, మేము చేపట్టే ఉద్యమానికి తెలంగాణ ప్రజలందరూ సహకారంతో పాటు భాగస్వామ్యం అవసరమన్నారు. మా జేఏసీ తరపున ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మాదేనని, ఇక్కడి ప్రజలు మాత్రం నిరంతరం ఐదు గ్రామ పంచాయతీలపై ప్రభుత్వాన్ని ప్రశిస్తూ, సమస్యను కేంద్ర ప్రభుత్వ పెద్దల వరకు తీసుకెళ్లే బాధ్యత మీపైకూడా ఉందన్నారు.

**ఏనుగుల రాకేష్‌రెడ్డి**



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంతోనే ఐదు గ్రామపంచాయతీల పేగుబంధం ముడిపడి పడి ఉందని, భద్రాద్రి రామయ్య పాదాల చెంతకు ఎప్పుడు చేరుదామా అని ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి వెల్లడించారు. ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు ఏపీ రాజధాని అమరావతికి సద్దికట్టుకొని వెళ్తే మళ్లీ ఎప్పుడు వస్తారో తెలియదన్నారు. ఐదు గ్రామ పంచాయలైన కన్నాయిగూడెం, యటపాక, పిచుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం పంచాయతీలు తిరిగి భద్రాచలంకు ఇస్తేనే భద్రాచలంకు ఒక రూపు వస్తుందని, అందుకే ఈ వేదిక నుంచే ఉద్యమ శంఖారావం పూరిద్దామని అన్నారు. రాష్ట్ర విభజన సైతం అసమగ్రంగా జరిగిందని, ఇప్పటికే అనేక సమస్యలు పెండింగులోనే ఉన్నాయన్నారు. అలాగే భద్రాచలంలో చెత్త వేయడానికి స్థలం లేకపోవడంతో గోదావరి ఒడ్డున పదేళ్లుగా చెత్తును డంప్ చేస్తుండటంతో గోదావరి జలాలు కలుషిత మవుతున్నాయన్నారు. అసలు ఐదు గ్రామ పంచాయతీల ప్రజలను ఓట్లు అడిగేందుకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్ధులెవరు రారని, ఐదు పంచాయతీల్లో సమస్యలను సైతం ఏపీ ప్రభుత్వం పట్టించుకోదన్నారు. ఈ సమస్య మన తెలంగాణ, భద్రాచలందే కాదని, భద్రాద్రి శ్రీరాముని గౌరవం, అస్తిత్వంకు సంబంధించిన సమస్యని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేయడం అశాస్త్రీయంగా జరిగిందని, దీనివల్ల స్థానిక గిరిజనులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విలీన మండలాల్లోని ఐదు గ్రామాల ప్రజలు భౌతికంగా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పటికీ, మానసికంగా తాము భద్రాచలంతోనే పెనవేసుకుపోయి ఉన్నారన్నారు.

**ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, టిజిఎఫ్‌డి సిపోదెం వీరయ్య**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్యలు మాట్లాడుతూ ఏపీ విభజనతో భద్రాచలం ఏజెన్సీలోని ఆదివాసీలు తీవ్రంగా నష్టపోయారని, ప్రస్తుతం ఐదు గ్రామ పంచాయతీలనైనా తిరిగి భద్రాచలం మండలంలో కలిపితే భద్రాచలం పుణ్యక్షేత్రం అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం పెద్ద సమస్య కాదని పేర్కొన్నారు. మనందరం సమిష్టిగా ఏపీ సీఎంను కలిసి ఈ సమస్యను సానుకూల వాతావరణంలో పరిష్కరించేందుకు కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో టీఎన్‌జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్‌జీవో కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, భద్రాచలం టీఎన్‌జీవో నాయకులు డెక్క నరసింహారావు, బాలకృష, చైతన్య భార్గవ్, భద్రాద్రి జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, కామేశ్వరావు, స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, కావూరి సీతామహాలక్ష్మి , నక్కా వెంకన్న, సంపత్, ఆకోజు సునీల్, అజ్జి నాయక్, శివ, అవులూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన

# పది పరీక్షలు

**చంద్రుగొండ,ఏప్రిల్ 13 (జనంసాక్షి):**

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారంతో పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో పరీక్షా కేంద్రాల నుండి కేరింతలతో బయటికి రావటం జరిగింది. సుమారు నెలరోజుల పాటు పరీక్షలు జరగటం ఇదే మొదటిసారి. ప్రతిపరీక్షకు నాలుగు రోజులు విరామం ఉండడంతో విద్యార్థులు చదువుకోడానికి సులభంగా ఉంటుందని రాష్ట్రప్రభుత్వం, విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం తో పదిలో ఉత్తమ ఫలితాలు గత కంటే మెరుగ్గా ఉండే అవకాశం ఉందని తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాల లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి చంద్రుగొండ రేపల్లెవాడ పోకల గూడెం మద్దుకూరు కేజీబీవీ ఎర్రగుంట పాఠశాల నుండి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు.



## మేకల తండాలో అంగరంగ వైభవంగా

## ఆంజనేయస్వామి ముత్యాలమ్మ బొడ్రాయి ప్రతిష్ట

*విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాజీ ఎమ్మెల్యే కందాళ*

*ఆలయ కమిటీ చైర్మన్ గూగులోత్ బోడ గణేష్, వైస్ చైర్మన్ బోడ శంకర్ ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ట*





**తిరుమలాయపాలెం ఏప్రిల్ 12 (జనంసాక్షి)**

మండల పరిధిలోని మేకల తండాలో గత మూడు రోజులుగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది గ్రామంలో ఆంజనేయస్వామి ముత్యాలమ్మ బొడ్రాయి ప్రతిష్ట నిర్వహణను మేకల తండా గ్రామానికి చెందిన ఆలయ చైర్మన్ గుగులోత్ గణేష్, వైస్ చైర్మన్ బోడ శంకర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమం విజయ వంతంగా సాగింది. మొదట ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన మూడు నరేంద్రబాబు తారాబాయి దంపతులు ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. దీంతో ఆలయ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. దీనితోడు ఆలయ కమిటీ సభ్యులు కంకణ బద్దులై ఆలయ నిర్మాణాన్ని శరవేగంగా నిర్మించడానికి గ్రామస్తుల సహకారంతో విరాళాలు సేకరించారు. మేకల తండా సమీపంలో గ్రానైట్ నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సుమారు 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించారని కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు గ్రామంలో వేద పండితులు విగ్రహాలకు వేదమంత్రాలతో పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బొడ్రాయి దాతలుగా ఆలయ చైర్మన్ గుగులోత్ గణేష్ గుగులోతు బాలాజీ భద్రమ్మ దంపతులు బొడ్రాయిని తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ముత్యాలమ్మ తల్లిని బోడ శంకర్ వినోద దంపతులు ఏర్పాటు చేశారు ఆంజనేయస్వామి విగ్రహ న్ని పాలిత్య పాణిత్య శ్రీకాంత్ ఏర్పాటు చేశారు. ధ్వజస్తంభం హైదరాబాద్ నగరానికి చెందిన కార్పొరేటర్ కుతడి రవీందర్ రేణుక దంపతులు ఏర్పాటు చేయగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ గూగులోత్ గణేష్, వైస్ చైర్మన్ బోడ శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు

## మాజీ జడ్పీటీసీ స్వర్గీయ తేర గోవర్ధన్ రెడ్డి..!

- ఆయన సేవలు చిరస్మరణీయం, గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పి.ఏ.పల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మాజీ జడ్పీటీసీ స్వర్గీయ తేర గోవర్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పి.ఏ.పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ జడ్పీటీసీ తేర గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త మరియు ఆయన అభిమానులు కృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు.ఆయన వెంట ఉమ్మడి పి.ఏ.పల్లి మండల పార్టీ అధ్యక్షుడు యెల్మరి వల్లపు రెడ్డి,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,కిషన్ నాయక్,బాబు నాయక్, బీఆర్ఎస్ నాయకులు మునగాల అంజిరెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, మాద సుధాకర్ గౌడ్, అర్వపల్లి నరసింహ,ఎర్ర యాదగిరి, రాజేందర్ రెడ్డి, పరమేష్ యాదవ్,చందు నాయక్, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి,గోర్ల వెంకటయ్య, కర్నాటి రవి,పేర్ల రవి,ధర్మాపురం కోటేష్, భాషిపాక రవి,రమావత్ దామోదర్, నాగేంద్ర బాబు, పృథ్వీరాజ్,వెంకన్న,మదలి నరేష్,బోడ నాగరాజు, జబ్బర్, తాళ్ల విష్ణు, పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోషణ పక్షం సంబరాలు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
హుజూర్ నగర్ 15, 6 వ అంగన్వాడీ సెంటర్ పరిధిలో పోషణ పక్షం సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోషణ పక్షం కార్యక్రమానికి హుజూర్ నగర్ సెక్టర్ సూపర్వైజర్ ఎస్ సోమమ్మ హజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో పోషణ పక్షం జరుపుకుంటామని, ఇప్పుడు మనం జరుపుకునేది ఎనిమిదవ పోషణ పక్షం ఈ కార్యక్రమంలో స్థానికంగా దొరికే ఆహార పదార్థాలు, చిరుధాన్యాలతో వంటకాల గురించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే క్రమం తప్పకుండా ఇంట్లో చేసుకొని తినాలి అని తల్లులకు వివరించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అక్కమ్మ, గోవర్ధనీ, హెల్పర్లు, గర్భిణీ బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆకు తో "అంబేద్కర్ "కు వినూత్న నివాళి.



**కల్లూరు ఏప్రిల్ 13(జనంసాక్షి)**
ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 139 వ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరు కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మైక్రో ఆర్టిస్ట్ దంతాల సుధాకర్ వినూత్నంగా ఆకును కట్ చేయడం ద్వారా అంబేద్కర్ చిత్రాన్ని రూపొందించి ఘనంగా అంబేద్కర్ కి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దంతాల సుధాకర్( తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025గ్రహీత )మాట్లాడుతూ దీన్ని లీఫ్ కటింగ్ ఆర్ట్ అంటారని ఎంతో ఏకాగ్రతగా సృజనాత్మకంగా కట్ చేయాల్సి ఉంటుందని తాను అంబేద్కర్ పై ప్రత్యేక అభిమానంతో రెండు చిత్రాలు టేకు ఆకు ను కటింగ్ చేసి సృష్టించినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతికి తాను వినూత్నంగా ఇలా తయారు చేస్తానని గతంలో మైక్రో ఆర్ట్ ద్వారా అక్షరాల ద్వారా అంబేద్కర్ చిత్రాన్ని సృష్టించి అక్షర నివాళి అర్పించినట్లు ఈ సంవత్సరం లీఫ్ కటింగ్ ఆర్ట్ ద్వారా అంబేద్కర్ చిత్రాన్ని సృష్టించినట్లు తెలిపారు. ఒక్కో చిత్రానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అని తెలిపారు.




## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదును ఆ సంఘ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.సంఘ తొలి సభ్యత్వాన్ని సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగుల డీఏ అరియర్స్ ఏక మొత్తంలో విడుదల చేయాలని అన్నారు. సిపిఎస్ రద్దు నిర్ణయంను ప్రభుత్వం త్వరగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం
- గుడిపల్లి ఎస్ఐ నరసింహులు గౌడ్



**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి)**
హెల్మెట్ లేకుండా,మద్యం సేవించి వాహనాలు నడప రాదని గుడిపల్లి ఎస్ఐ నరసింహులు గౌడ్ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా ప్రజలకు,వాహనదారులకు అంగడిపేట గ్రామపంచాయతీ యందు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాలను నడపారాదని, మైనర్లు వాహనాలు నడిపితే చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.అదే విధంగా రోడ్డు దాటేటప్పుడు వాహనదారులు, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. వాహనాలను నెమ్మదిగా నడపాలని,రోడ్డుపై ప్రయాణం చేసేట ప్పుడు తమ భార్య, పిల్లలను మరియు కుటుంబ సభ్యులను గుర్తుపెట్టుకోవాలని అన్నారు. కుటుంబం పెద్దదిక్కు రోడ్డు ప్రమాదంలో చనిపోతే ఆ బాధను అనుభవించే కుటుంబ సభ్యులకు తెలుస్తుందని,అందుకనే వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వాహనదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి,అంగడిపేట గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు,గ్రామ ప్రజలు,పోలీస్ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలి

### ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందిస్తాం

### పసుమర్తి చంద్రరావు



**కల్లూరు ఏప్రియల్ 13(జనంసాక్షి)**
ఆర్యవైశ్యులు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూపేదలకు అండగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందిస్తామని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు స్పష్టం చేశారు. సోమవారంహైదరాబాద్ కర్మాన్ఘాట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అత్యవసర సమావేశం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ రాజకీయంగా ముందుకు వచ్చి రాజకీయాల్లో చురుకైన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. బీద ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు చదువు నిమిత్తం, ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు మహాసభ అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ రెండు సంవత్సరాలు కాలంలో తన ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహాసభ మాజీ అధ్యక్షులు వనమా సూరి, ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్, గోళ్ల రాధాకృష్ణమూర్తి, ముఖ్య సమన్వయకర్త చారుగుండ్ల నరసింహమూర్తి, రాయపూడి జనార్ధన గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శలో పది విద్యార్థులకు ఘన వీడ్కోలు




చింతకాని, ఏప్రిల్ 12(జనం సాక్షి )
చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ , అకుంఠిత దీక్ష, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగినప్పుడు అనుకున్న గమ్యాన్ని చేరుతారని ఆయన తెలిపారు. విద్యార్థులు పాఠశాల తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోళ్ల రేణుక, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పందిరి పుల్లారావు, సుధాకర్, ప్రశాంతి, పార్వతి, సుజాత, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండలంలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్

## రోడ్డు భద్రతపై గ్రామగ్రామాన ప్రతిజ్ఞ!

### మోటకొండూరు ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం




**మోటకొండూరు, ఏప్రిల్ 13(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల రహిత మండలంగా మోటకొండూరును తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఉధృతంగా నిర్వహిస్తున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.మోటకొండూరు ఎస్ఐ డి. అశోక్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిరోధించాలని గ్రామసభల్లో తీర్మానాలు చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పెట్రోల్ బంకుల వద్ద నో హెల్మెట్ - నో ఎంట్రీ బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న గుంతలు, బావులు, మరియు రోడ్డు కనిపించకుండా అడ్డుగా ఉన్న చెట్లను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు వెల్లడించారు. ఈ గ్రామసభల్లో పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

- ప్రజలు, వాహనదారులు నిబంధనలు పాటించాలి
- ఎస్ ఐ మేడా ప్రసాద్



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు, వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని.. రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని స్థానిక ఎస్సై మేడా ప్రసాద్ అన్నారు. సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా 'అరైవ్-అలైవ్' కార్యక్రమం చేపట్టి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ అరైవ్ అంటే ఇంటి నుంచి బయటకు ఎలా వెళ్లామో... అలైవ్ అంటే అంతే సురక్షితంగా ఇంటికి రావడం అని తెలిపారు. సోమవారం నుంచి 18వ తేదీవరకు మండలవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఆ ప్రమాదాల నివారణకు కృషిచేస్తున్నామన్నారు. ప్రమాదాలకు నిలయమైన ప్రదేశాల్లో గుంతలు ఉంటే తాత్కాలికంగా పూడ్పించాలని, మూలమలుపుల వద్ద పెరిగే పిచ్చి చెట్లు, ముళ్లపొదలు తొలగించాలని పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజుకు సూచించారు. అన్ని పంచాయతీల్లో సర్పంచ్లు ఈ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతను అందరి బాధ్యత తీసుకుని ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం సారపాక పంచాయతీ కార్యాలయంలో కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, డీటీ సమ్మయ్య, అదనపు ఎస్సై దేవ్ సింగ్, ప్రముఖ న్యాయవాది భజన సతీష్, స్థానిక నాయకులు భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్రెడ్డి, కార్యదర్శి బర్ల ప్రభాకర్, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యం, గుర్తింపు సంఘ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

## - వేతన ఒప్పంద జాప్యంపై లేబర్ జాయింట్ కమిషనర్కు ఐఎన్టీయూసీ వినతి



బూర్గంపహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న 14వ వేతన ఒప్పందం జాప్యంపై ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు వరంగల్ లోని లేబర్ జాయింట్ కమిషనర్ (జేసీఎల్) కార్యాలయంలో సోమవారం సూపరింటెండెంట్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఐటీసీ పరిశ్రమలో కార్మికుల విషయంలో అటు గుర్తింపు సంఘం ఇటు ఐటీసీ యాజమాన్య నిర్లక్ష్య ధోరణి కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. యాజమాన్యం గుర్తింపు సంఘంతో గత ఆరు నెలల నుంచి 14వ వేతన ఒప్పందంపై చర్చలు సాగిస్తున్నా ఉత్పత్తి 70వేల టన్నుల నుంచి 8 లక్షల టన్నులకు పెరిగినా కార్మికుల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 13, ప్రస్తుత 14వ వేతన ఒప్పందం ప్రస్తుత గుర్తింపు సంఘం చేస్తున్నా కార్మికులకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రతి కార్మికుడికి రూ.22 వేలు పెంపు సాధిస్తామని, 100 శాతం అన్లిమిటెడ్ మెడికల్ సౌకర్యం కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 12లక్షలు సాధిస్తామని, పరిశ్రమ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 10గ్రాముల గోల్డ్ కాయిన్ గిఫ్ట్ సాధిస్తామని, శ్రీరామనవమికి పెయిన్హాలిడే సాధిస్తామని, మ్యాన్ పవర్ తగ్గించకుండా, రిక్రూట్మెంట్ విధానం ఈఎస్పీ బదిలీ-ఎంప్లాయ్ అయ్యేలా అగ్రిమెంట్ చేస్తామని, వీడీఏ పాయింట్కు రూ.6 చొప్పున పెంపు చేస్తామని హామీలు ఇచ్చి కార్మికులతో ఓట్లువేయించుకుని గెలిచి ఆ హామీలను మరిచి ఆరునెలలుగా వేతన ఒప్పందంలో జాప్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఐటీసీ యాజమాన్యం నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మరోవైపు కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కాంట్రాక్టు కార్మికులు 19 రోజులుగా దీక్షలు చేస్తున్నా వారి సమస్యలను పట్టించుకోకుండా యాజమాన్యం ఒంటెద్దు పోకడలకు పోతుందని మండిపడ్డారు. యాజమాన్యం కార్మికులను పట్టించుకోకుంటే రేపో... మాపో కార్మికులు సమ్మెబాట పట్టే అవకాశం లేకపోలేదని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు వినోద్, సలీమ్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సాయిరాం, కూచిపూడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## మున్సిపాలిటీ కోఆప్షన్ ఎన్నికకు దరఖాస్తులు పూర్తి

**హాలియా, జనంసాక్షి ఏప్రిల్ 13**
హాలియా మున్సిపాలిటీ కోఆప్షన్ ఎన్నికకు సోమవారంతో దరఖాస్తుల గడువు పూర్తి అయినట్లు మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కో ఆప్షన్ ఎన్నికకు మొత్తం 27 దరఖాస్తులు లాగా మైనార్టీ వర్గం నుంచి 18 దరఖాస్తులు రాగా అందులో మహిళలు 6, పురుషులు 12 మంది, ప్రత్యేక పరిజ్ఞానం నుంచి 9 దరఖాస్తులు రాగా అందులో మహిళలు 3, పురుషులు 6 మంది తమ దరఖాస్తులను అందజేసినట్లు పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయ కుండా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామా రావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల వద్ద నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 40 దరఖాస్తులు, మున్సిపాలిటీ 13, డిపిఓ 5, డిడబ్ల్యుఓ 2, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిఆర్డిఓ అడిషనల్ పీడీ సురేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘనసత్కారం



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బూర్గంపహాడ్ గురుకులం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, గురుకులం ప్రిన్సిపాల్ హరితలు సోమవారం విద్యార్థులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ద్వితీయ సంవత్సరంలో ఎ.సంజన ఎంపీసీలో 992, పి.రమ్య బైపీసీలో 992 మార్కులు సాధించగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో సవీరా 467, బైపీసీలో డి.రమ్యశ్రీ 435 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించి ముమ్ముందు మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.

- **తాళ్లగొమ్మూరులో** మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీకి చెందిన ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు కుమార్తె గోవింద యశ్విత, బీజేపీ నాయకుడు శ్రీనివాసగౌడ్ కుమారుడు కేసగాని సతీష్ లు ఇంటర్లో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు తాళ్లగొమ్మూరు పంచాయతీ సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి రైతువేదికలో శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు. ముమ్ముందు మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

జనంసాక్షి



## విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని టివిఏఈ జేఏసీ సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు, కన్వీనర్ సిహెచ్ తిరుపతయ్య, కో కన్వీనర్ శ్రీధర్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిజన్, అన్‌మ్యాన్డ్,పీస్ రేటు కార్మికులు 6వ రోజు నిరవధిక సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరికీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని అన్నారు. అన్ని అర్హతలు కలిగి ఉండి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు.ఒకే సంస్థలో ఒకే రూలు అమలు చేయాలని అన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యుత్ ఆర్టిజన్‌లు, బిల్ కలెక్టర్లు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, వారికి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టివిఏఈ జేఏసీ జిల్లా మహిళా విభాగం నాగమణి, డివిజన్ మహిళా విభాగం దీప్తి, వెంకన్న, నరేందర్, మారయ్య, రవీంద్రచారి, శ్యామ్, మురళి, ఇబ్రహీం, రాంబాబు, నాగరాజు, శివలీల, లక్ష్మి, శ్రీవిద్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**మడుగులపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**




మడుగులపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి మండల వ్యాప్తంగా కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో చివరి రోజు పరీక్షకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు అధికారుల సమన్వయం, పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.పరీక్షల నిర్వహణపై మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండటంతో పాటు, పోలీసు బందోబస్తు మధ్య పారదర్శకంగా ప్రక్రియ కొనసాగింది ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచారు.చివరి పరీక్ష పూర్తి కావడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు సుదీర్ఘకాలం పాటు సాగిన పరీక్షల ఒత్తిడి ముగియడంతో కేంద్రాల వెలుపల విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు పరీక్షల నిర్వహణలో సహకరించిన ఇన్విజిలేటర్లకు, పోలీసు సిబ్బందికి ఇతర శాఖల అధికారులకు మండల విద్యాశాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తిగత కారణాలతో రాజీనామా

**వలిగొండ, ఏప్రిల్ 13(జనంసాక్షి)**



మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య సోమవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా కొనసాగుతూ పార్టీ సేవలందించానని కానీ కొన్ని వ్యక్తిగత కారణాలు వల్ల పార్టీకి పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు సిద్ధంగా లేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు వారు తెలిపారు.

## మండల వ్యాప్తంగా జలజీవన్ మిషన్ జల మహోత్సవ ర్యాలీ




**నూతనకల్ ఏప్రిల్13(జనంసాక్షి)**
మండల వ్యాప్తంగా జలజీవన్ మిషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం జల మహోత్సవం,రోడ్డు భద్రతలపై గ్రామ సభలు నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు ప్రత్యేకంగా అలుగునూరు, దర్శనపల్లి గ్రామాలలో సర్పంచ్ లు కాస నరేందర్ యాదవ్, పాండవుల లింగయ్య పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని,రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేష్, ఏఈలు అశోక్, ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, వార్డు మెంబర్లు పోడేటి సతీష్, వెంకటరత్నం, కొండలు,ఉప్పలమ్మ,రేస్ విజయ్, వనం నాగరాజ్, సోమలింగం, పంచాయతీ కార్యదర్శి రమేష్, శృతి, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె చేస్తున్న కార్మికులకు వెంటనే ప్రభుత్వం చర్చలకు పిలవాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**
విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిసన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద టివిఏసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆరవ రోజు సమ్మెలో పాల్గొని సంగీభావం తెలిపి మాట్లాడుతూ ఆరు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసన్స్ సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలకు పిలువకపోవడం విచారకరమని అన్నారు. విద్యుత్ సంస్థలో గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం గుర్తించింది కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిసన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిసన్ లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్ లు గా డిప్లోమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు .ప్రభుత్వం వెంటనే విద్యుత్ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఏసీ నాయకులు హథీరాం నాయక్, రామచంద్రు, దాసరి యాదయ్య, రమేష్ రెడ్డి, కృష్ణ, రవి, జనార్ధన్ గౌడ్, హరినాయక్, పాపయ్య, వెంకట్ రెడ్డి, వెంకన్న, ఇంద్రారెడ్డి, యాదయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు

**దేవరకొండ, ఏప్రిల్ 13(జనంసాక్షి)**
రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం వల్లే జరుగుతున్నాయన్నారు. కావునా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం జరుగుతోందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్ పేపర్స్. ఇన్సూరెన్స్. లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూలాలూ నాయక్. ఖజూపాలకవర్గ సభ్యులు లక్ష్మి ప్రశాంత్. పులిజాల సంతోష వెంకట్. కొర్ర కిషన్ నాయక్.పులిజాల నాగరాజు. మూడవత్ నాయక్.అధికారులు భాగ్యలక్ష్మి.కమలమ్మ. బుజ్జి.లచ్చి. కలమ్మ. ధనమ్మ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ప్రాణం నీది.. బాధ్యత నీది గ్రామాల్లో పోలీసులు రోడ్డు భద్రతా పై అవగాహ సదస్సు

**చందంపేట ఏప్రిల్ 13 జనంసాక్షి**
హెల్మెట్ ధరించు ధీమాగా ప్రయాణించు అనే నినాదంతో పోలీసులు విస్తృత ప్రచారం.ఇంటి మగవారు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం స్త్రీలకు ఎప్పుడూ ఆందోళనకరమే. ఒక తల పోతే రెండో తల పొందలేము అనే నిజాన్ని గ్రహించాలని గ్రామాల్లో గ్రామ సభ ద్వారా ప్రజల్ని సూచిస్తున్నానీ. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, నల్గొండ జిల్లా ఞాఖ గారి ఆదేశాలతో చందంపేట ఎస్సై లోకేశ్ ఆధ్వర్యంలో సోమవారం చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు భద్రతా వారోత్సవాల అరైవ్ అలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పోలీసులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చందంపేట ఎస్సై లోకేష్ పేర్కొన్నారు రోడ్డు భద్రతా కార్యక్రమాలలో భాగంగా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను సందర్శించి, పొదలను తొలగించామని. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పింతున్నామని మరియు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం మరియు రాత్రిపూట ప్రయాణం చేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించామని చందంపేట ఎస్సై లోకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు. యువకులు పాల్గొన్నారు.








## రోడ్డు భద్రత వారోత్సవాలపై గ్రామసభ

**చింతలపాలెం(జనంసాక్షి)**



రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గుడిమల్లాపురం గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించబడింది. ఈ సమా వేశానికి సర్పంచ్ పోల్నేది నర్సమ్మ శ్రీని వాస్ అధ్యక్షత వహించారు. గ్రామస్తు లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పి స్తూ, ట్రాఫిక్ నియమాలను పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే గ్రామంలో ప్రమాదాల నివారణ కు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల ని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని గ్రామ సభలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆశ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూర్యాపేట మున్సిపల్ 48వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ వార్డులో గల కోట మైసమ్మ గుడి సమీపంలో గల ముదిరాజ్ భవన్ లో గిరి నగర్ పీహెచ్ సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహారం, వ్యాయామం, ఒత్తిడి లేని జీవనశైలి ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. బీపీ,షుగర్ బాధితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ టెస్టులు చేసి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. జ్వరం,దగ్గు ఉన్నవారికి కూడా మందులు ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీర్లపాటి వాసు, డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ నదీర్, ఏఎన్ఎం శాంతకుమారి, ఆశా వర్కర్లు శ్రీలత, విజయ,శ్రీలత,నల్లమేకల వెంకన్న,కోల నిరంజన్,కోల వీరేందర్, భరత్, దయాకర్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ఏ ఒక్కరూ మరణించకూడదు

### అదే అరైవ్- అలైవ్ ముఖ్య ఉద్దేశం:ఎస్సై ఆర్ క్రాంతి కుమార్

**తుంగతుర్తి ఏప్రిల్ 13 (జనంసాక్షి)**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు, సోమవారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత గ్రామసభల్లో అధికారులతో కలిసి నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ గ్రామాన రోడ్డు భద్రత కమిటీలు వేసుకొని రోడ్డు ప్రమాదాలనివారణ కోసం ప్రజలు చైతన్యవంతులను చేయాలని అన్నారు గ్రామాలలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, గ్రామ పాలన అధికారుల సమన్వయంతో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ప్రజా చైతన్య సదస్సును నిర్వహిస్తున్నామన్నారు, ప్రతి గ్రామంలో గ్రామ పాలన అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామానికి చెందిన పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు నిర్మూలించగలమని. రోడ్లపై ఉన్న పరిస్థితులను గమనించి ముందుకు సాగాలని అన్నారు. రోడ్డు ఎక్కేటప్పుడు వాహనం ఆపేటప్పుడు ముందు వెనక వాహనాలను గమనించాలని తెలిపారు వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లెపాక సాయిబాబా, తప్పెట్ల ఎల్లయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కొత్తపల్లిలో రోడ్డు భద్రత గ్రామ సభ నిర్వహణ

**హాలియా, ఏప్రిల్ 13 జనంసాక్షి:**

నల్గొండ జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు "99 రోజుల కార్యాచరణ లో భాగంగా యాక్షన్ ప్లాన్ - అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో రోడ్డు భద్రతపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బ్రహ్మారెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, అనుముల తహసీల్దార్ బి. చందర్ రావు జాతీయ రహదారి విభాగం సహాయ ఇంజనీర్ సుప్మ, హాలియా ఉప నిరీక్షకుడు సాయి ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ గ్రామ సభలో పలు ముఖ్య అంశాలపై చర్చించి క్రింది నిర్ణయాలు తీసుకున్నారు. ఉన్నత పాఠశాల సమీపంలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయడం, రహదారి పక్కన పశువులను నిలిపే ప్రదేశాలను గుర్తించడం, రహదారులపై వాహనాలను తప్పుగా నిలపడం నివారించడం, రహదారులపై వరి ఎండబెట్టడాన్ని నిషేధించడం, సంబంధిత ప్రదేశాలను పరిశీలించి తక్షణ తాత్కాలిక చర్యలు చేపట్టగా, శాశ్వత పరిష్కారాల కోసం జాతీయ రహదారి ఉన్నతాధికారికి లేఖ పంపించారు. అదేవిధంగా గ్రామ స్థులందరూ క్రింది విషయాలపై ప్రమాణం చేశారు.. ప్రతి వాహనానికి తప్పనిసరిగా బీమా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, గ్రామస్థులంతా రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదరహిత గ్రామంగా కొత్తపల్లిని తీర్చిదిద్దాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.






## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### ప్రమాదాల నివారణ కోసం రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటు :సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించగలమని సిఐ నవీన్ కుమార్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అధికారులతో కలిసి రోడ్డు భద్రత గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించి పాలక వర్గానికి ప్రజలకు యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ వాహనదారులు మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపకూడ దన్నారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఇది ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి నియమాలు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. అనంతరం ఎస్ఐ అజ్మీరా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇప్పటికే అన్ని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. త్వరలో రోడ్డు భద్రతా సేఫ్టీ కమిటీలు ఏర్పాట్లు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవసరం ఉన్న దగ్గర స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు, ప్రత్యేక నిఘా పెంచుతామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని సురక్షిత ప్రయాణం సంతోషకర గమ్యం అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సమావేశంలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, మండల విద్యాధికారి నాగేశ్వరావు, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ దాకు నాయక్, ఉప సర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు, రోడ్డు సేఫ్టీ అధికారులు, అంగన్వాడి, ఆశావర్కర్లు, వివిధ శాఖల అధికారులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

**సూర్యాపేట(జనంసాక్షి):**

బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హనుమంత రెడ్డి,సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట, 48వ వార్డు కూరగాయల మార్కెట్ రోడ్డులో సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి వచ్చే వివిధ ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా, డిహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ వుల్లా, కౌన్సిలర్లు కొణతం రాజేష్, వెలుగు వెంకన్న, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్, పివిసి శర్మ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### పేదలకు అందించే సన్న బియ్యం పంపిణీ

# చరిత్రలో నిలిచిపోతుంది

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేదలకు అందించే సన్న బియ్యం చరిత్రలో నిలిచిపోతుందని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు లు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని తిలక్ నగర్ 14, 15 వార్డులో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కమిషనర్ శ్రీనివాస్ రావులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి సన్నబియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో పేదలకు, విద్యార్థులకు సన్నబియ్యం అందిస్తున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్లను ఆత్మీయ సన్మానం చేశారు. వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు 14వ వార్డు దగ్గుపాటి కవితబాబురావు,15 వార్డు నల్లగొండ సుజాతచంటి, 11వ వార్డ్ పులిచింతల వెంకటరెడ్డి, మూడో వార్డు సులువ నాగలక్ష్మిచంద్రశేఖర్, చిట్టిపోతుల భద్రమ్మ, కోలా ఉదయభాను, కె.నాగేశ్వరరావు, చనగాని సైదులు గౌడ్, చిన్న పొంగు సావిత్రమ్మ, హెచ్ఎం., ఉపాధ్యాయులు రామతారక, షర్మిల, రాము, మహేష్ గౌడ్ , చిన్నం శ్రీనివాసరావు, రవి నాయక్, సైదులు నాయక్, అశోక్, పొనుగుపాటి విజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పేరూరు అంగన్వాడీ కేంద్రంలో

# ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**హాలియా జనం సాక్షి ఏప్రిల్ 13**
పిల్లలను అంగన్వాడ పాఠశాలలోచేర్చడం వల్ల ప్రీస్కూల్ విద్యతో పాటు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. సిడిపిఓ విజయలక్ష్మి అన్నారు సోమవారం నాడు మండల పరిధిలోని పేరురూ అంగన్వాడి కేంద్రంలో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ విద్యతో పాటు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. పిల్లల మెదడు అ మొదటి ఆరేళ్లలో 90% జరుగుతుందని, ఆటలు, పాటలు, కథలు, సంభాషణలు, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా శారీరక, మానసిక, భాషా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఫోన్ల నుంచి దూరంగా ఉంచి, స్వేచ్ఛగా నేర్చుకునే వాతావరణం అంగన్వాడీలు అందిస్తాయని పేర్కొన్నారు.

**పోషణ సలహాలు**
పోషణ పక్షంలో భాగంగా జంక్ ఫుడ్‌ను దూరంగా ఉంచి, ఇంట్లో తయారు చేసిన సమతుల ఆహారం ఇవ్వాలని సూచించారు. సీజనల్ పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, తగిన మోతాదులో నూనె, తృణధాన్యాలు, చిరుధాన్యాలు రోజువారీ ఆహారంలో చేర్చాలని చెప్పారు.

**ఇతర మాటలు**
సీఐ ఆంజనేయులు గారు ప్రైవేట్ స్కూళ్లకు బదులు అంగన్వాడీల్లోనే ఎల్‌కేజీ, యూకేజీ నేర్చుకోవాలని, ఊరి బడులు బలోపేతం కావాలంటే పేరెంట్స్ మద్దతు అవసరమని పిలుపునిచ్చారు.

**దానాలు**
సాంబయ్య గారు పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్స్, షేక్ షమీం అక్బర్ గారు ఎగ్గు తినడానికి గిన్నెలు దానం చేశారు. గ్రాడ్యుయేషన్ ఐదుగురు పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు పంచారు. పాల్గొన్న వారు సూపర్వైజర్ రమాదేవి, సరిత, సైదా బేగం ఫరీదా, నాట్కో ట్రస్ట్ సూపర్వైజర్, భరత్, లక్ష్మణ్ లు, అంగన్వాడీ టీచర్లు వనజ, రాజ్యలక్ష్మి, బాజీద, ఫర్జానా, శోభ, సపోర్టు టీచర్లు మస్తాన్ బి, సోనీ బేగం, ఆశ గ్రామ సెక్రటరీ జాన్ బాబు, గ్రామ పెద్దలు, పిల్లలు

# ప్రజా కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### గుర్తింపు కార్డుల కోసం కలెక్టరేట్ ఎదురుగా కళాకారుల మహా ధర్నా



**భువనగిరి ప్రతినిధి, ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
అర్హులైన ప్రజా కళాకారులకు గుర్తింపు కార్డులు మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలోని కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్, దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజానాట్య మండలి కళాకారులు అనేక సంవత్సరాలుగా గుర్తింపు లేకుండా, సరైన పారితోషికం లేకుండా, సామాజిక భద్రత లేకుండా దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని, కళాకారుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం తాగదని, ప్రభుత్వ కార్యక్రమాల్లో కళాకారులను ఉపయోగించుకుంటూ, తరువాత వారికి కనీస గౌరవ వేతనం కూడా ఇవ్వకపోవడం అన్యాయం అని, వెంటనే ప్రతి కళాకారులకు గుర్తింపు కార్డు జారీ చేసి, కనీస పారితోషికాన్ని చట్టబద్ధం చేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి భద్రతా పథకాలు తక్షణమే అమలు చేయాలని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక సాంస్కృతిక భవనం నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి భూషిపాక నర్సింహా, చెక్క వెంకటేష్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని, సంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించాలని, దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో వృత్తి కళాకారులకు ప్రదర్శన అవకాశం కల్పించాలని, వృత్తి కళాకారులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని, యువతను సాంస్కృతిక రంగంలోకి ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిరుర్ల లింగం, మూల పోచయ్య, పిట్టల శంకర్, కట్ల యాదగిరి, సోమ నరసయ్య, ఇంజ హేమలత, శ్రీనివాస్, రాజప్ప, మల్లేశం, సరిత, దుప్పెల్లి చౌదరి, రేణుక, సుగుణమ్మ, కృష్ణమ్మ, కవిత, ఎలేంద్ర, రేణుక, సామి, శంకరయ్య, పద్మ, చంద్రారెడ్డి, తేజ, లక్ష్మయ్య, మల్లేశం, అన్నేమైన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించండి

### మంత్రి ఉత్తమ్‌కు బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
త్వరలో జరగనున్న మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్ల బీసీ కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో బీసీ నాయకులు కొమ్రరాజు వెంకట్, జడ వెంకన్న యాదవ్ పరికె భరత్ ధూళిపాళ రామకృష్ణ నాగేశ్వరరావుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాల్సి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డడం వల్ల బీసీలకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం సీట్లు కేటాయిస్తామని మాట ఇచ్చినప్పటికీ అది అమలు జరగలేదని కనీసం మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల్లో నైనా బీసీలకు గౌరవప్రదంగా సీట్లు కేటాయించాలని జనాభాలో 56% ఉన్న బీసీలను వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర బాధ్యుడిగా ఈ డిమాండ్ చేస్తున్నామని మా ఈ డిమాండును సానుకూల ధోరణిలో పరిశీలన చేయాలని, కోఆప్షన్ ఎంపిక తో పాటు నావినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 42 శాతం పదవులు దక్కేలా చూడాలని అలాగే ప్రభుత్వ కాంట్రాక్టులలో కూడా రిజర్వేషన్ పాటించి బీసీల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందించాలని గత ఎన్నికల్లో బీసీలు గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇచ్చి ఉన్నారని అందుకే బీసీలు నమ్మి మీకు ఓట్లు వేశారని ఆయన గుర్తు చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ తొలగింపు సరికాదు

- నూనె రామ స్వామి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు
- గత ఆరు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి
- నూనె రామస్వామి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు

**చందంపేట జనంసాక్షి ఏప్రిల్ 13**
గ్రామపంచాయతీ కార్మికుల గత ఆరు నెలల పెండింగ్ జీతాలు విడత చేయాలని కార్మికులపై అధికారులు రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని గత పది పదిహేను సంవత్సరాల నుండి ఇదే నమ్ముకొని పనిచేస్తున్న కార్మికుల తొలగించి కొత్తవారిని చేయడం అన్యాయమని వెయ్యి రూపాయల జీతం నుంచి పనిచేసుకొని పోరాడి 9500 సాధించుకున్న కార్మికులు ఇప్పుడు కొత్తవారిని పెట్టడం ఎంతవరకు సబబు అని కొన్ని గ్రామపంచాయతీలలో 2 వేలు నుండి 5 వేల వేతనంతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అధికారుల నిర్లక్ష్యం వల్ల జీతాలు కూడా సకాలంలో అందడం లేదని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కనీస వేతనాలు అమలు చేయాలని లేదంటే ఏప్రిల్ 25 నుండి నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని. ఆయన అన్నారు.కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చందంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నూనె రామస్వామి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పాల్గొని ముందు కార్మికులతో నిరసన వ్యక్తం చేస్తూ పెండింగ్ లో ఉన్న జీతాలను అధికారులను చొరవ తీసుకొని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా గతంలో పని చేసిన కార్మికులకే. ప్రాధాన్యత ఇచ్చి వారికే విధుల్లోకి తీసుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్ల దేవరాజ్ రామావత్ లక్ష్మ ముత్తయ్య అంజమ్మ మల్లయ్య అలివేలు అంజలి ఇద్దయ్య రవి గుండు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత డ్రగ్స్ నిర్మూలనపై గ్రామ సభలు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఏర్పాటు

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : తుంగతుర్తి సీఐ నరసింహారావు



**నూతనకల్ ఏప్రిల్13 (జనంసాక్షి)**

మండల కేంద్రం నూతనకల్ తో పాటు యర్రపహడ్ గ్రామాలలో రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన గ్రామసభలు నిర్వహించారు సోమవారం ఈ కార్యక్రమానికి తుంగతుర్తి సీఐ నరసింహారావు హాజరై మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి అని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధి నూతనకల్, ఎర్రపహడ్ గ్రామాలలో రోడ్డు భద్రత గ్రామ సభలు ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ మరియు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు రోడ్డు భద్రత గురించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రోడ్డు భద్రత గ్రామసభలు నిర్వహించామని గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రావుల నాగరాజు మాట్లాడుతూ ప్రతి ప్రాయానికుడు సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పిస్తుందని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని ఈ రోడ్డు భద్రత కమిటీల ద్వారా ప్రజలను పౌరులను రోడ్డు భద్రతా నియమాల పట్ల చైతన్యవంతం చేస్తామని సూచించారు రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు నేటి యువత బైకులపై నియంత్రణ లేకుండా అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఎదుటివారిని కూడా ప్రమాదాల బారిన పడేస్తున్నారని ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ప్రజలు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని వారు సూచించారు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల నివారించగల మన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రత కమిటీలు కృషి చేస్తాయని కాలనీలు గ్రామాలలో ఉన్న రోడ్డు ప్రమాద స్థలాలను గుర్తించి అక్కడ ప్రమాదాల నిర్మూలనకు సవరణ చర్యలు చేపడతాయని చెట్లపొదులు తొలగించడం రోడ్డును మరమ్మత్తు చేయడం కరెంటు తీగలు తొలగించడం లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు నేటి యువత దేశానికి వెన్నెముక అని అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని సిఐ భరోసా ఇచ్చారు. అనంతరం అరైవ్ అలైవ్ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారుఇదే క్రమంలో చుట్టుపక్కల ఉన్న ప్రధాన రహదారుల మీద కొమ్మలు భారీగా పెరిగి ఉండడంతో వాటిని దగ్గర ఉండి క్లియర్ చేయటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీవో సునీత, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్, గాడుదుల లింగరాజు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వాహనదారులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 13. (జనంసాక్షి):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీలో సోమవారం గ్రామపంచాయతీ నిధులతో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, వీధిలైట్లు, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి విషయాల పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ,వార్డ్ మెంబర్లు, గుర్రం రమేష్, బాలగోని మల్లేష్, నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, రాచకొండ మనెమ్మ,గణం శివశంకర్, సుర్కంటి జనార్దన్ రెడ్డి, గ్రామ ప్రజలు సిరి పంగి బుచ్చయ్య, కొమ్ము మల్లేష్, చెరుకుపల్లి సత్తయ్య, రాచకొండ నరసింహ, నీళ్ల గణేష్ దాసరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో

## విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### సర్పంచ్ రమావత్ సేవా నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**

మండల పరిధిలోని గుర్రపు తండా గ్రామ పంచాయతీ దర్గతండాలో గ్రామప్రజలు, రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో సోమవారం గ్రామంలో విద్యుత్ స్తంభాల వైర్లు కిందకు వేలాడడంతో ప్రజలకు ప్రమాదం జరగకుండా నూతనంగా 08 స్తంభాలను సర్పంచ్ సేవ నాయక్ ఆధ్వర్యంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని త్వరలో గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్సింగ్ నాయక్, బాలోజీ, సుబ్బా తదితరులు పాల్గొన్నారు.





## భూదాన్ వజ్రోత్సవాలకు శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యే లకు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**

ఏప్రిల్ 18న నిర్వహించనున్న భూదాన్ ఉద్యమం 75వ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వెదిరే రామచంద్రారెడ్డి సేవాసమితి, సర్వోదయ మండలి, సంఘమిత్ర ఆధ్వర్యంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ను ఆహ్వానించారు. ఏప్రిల్ 18న జరిగే ప్రధాన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరవుతుండగా, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తడక వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, పోతగళ్ళ దానయ్య, కొమ్ము లక్ష్మణ్, కరగల్ల కుమార్, లుపునూరి కృష్ణ గౌడ్, భారత లవ కుమార్, తడక యాదగిరి, పోతగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**బర్రె పూజిత కౌన్సిలర్ - బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**

**భువనగిరి , ఏప్రిల్ 13 (జనంసాక్షి )**



మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డుకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుకమారి గణేష్ మాదిగ కుమారుడు చిలక మారి జగదీష్ మాదిగ (జగ్గు) పెల్లి గాని యువకుడు గుండె పోటుతో సోమవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, పూజిత 23వ వార్డు కౌన్సిలర్ - జహంగీర్ లు మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంతక్రియలకు సభ్యులకు ఆర్థిక ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట వార్డు ప్రజలు, కాలనీ వాసులు పలువురు నాయకులు ఉన్నారు. బండారు రవి వర్ధన్, బూశపాక ఈశ్వర్ బాబు, గోపే బాబు, భూషపాక మల్లేష్ (దావూద్), బోల్లేపల్లి నరసింగరావు, బర్రె నరేందర్, బర్రె శ్రవణ్, తదితరులు పాల్గొని పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది.

## బైరి సత్తయ్య మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 13 (జనంసాక్షి):**



పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైరి సత్తయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో సత్తయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.సత్తయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు యెల్గురి వల్లపు రెడ్డి,గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



ప్రపంచంలో అత్యంత ప్రభావితుల్లో ఒకరైన గ్రేట్ ఇండియన్ మోటివేషన్ స్పీకర్ అండ్ లెక్చరర్ నేటి యువతకు స్ఫూర్తి దాయకమైన మునవర్ జమా చింతపల్లి మండల కేంద్రం లోని తన వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొండమల్లేపల్లి ఏడో వార్డు సభ్యులు, మొహమ్మద్ నజీర్ మౌలానా ఖాస్మి. మునవర్ జమా ఫార్మసిస్ట్‌గా తన వృత్తిని ప్రారంభించి కమ్యూనికేషన్, పబ్లిక్ స్పీకింగ్, నాయకత్వం, వ్యక్తిగత అభివృద్ధిపై వర్క్‌షాప్‌ల ద్వారా 19 రాష్ట్రాలలో లక్షల మందికి పైగా వ్యక్తులకు స్ఫూర్తినిచ్చారు. ఈ క్రమంలో ఆయన యూఎస్ ఎంబసీ, బ్రిటిష్ హైకమిషన్ నుండి ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు టాప్ 100 ప్రభావవంతమైన భారతీయుల జాబితాలో కూడా చోటు దక్కించుకున్నారు. గ్రేట్ ఇండియన్ మోటివేషన్ స్పీకర్ అండ్ లెక్చరర్ మునవర్ జమా భారతదేశంలో గొప్ప గుర్తింపు పొందారు.

**జనంసాక్షి కొండమల్లేపల్లి.**

# మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, టీఏలకు అవగాహన శిక్షణ తరగతులు..





**మణుగూరు ఏప్రిల్ 13 (జనంసాక్షి):** మెట్ల ఫీల్డ్ అసిస్టెంట్‌లు గ్రామీణ, మండల స్థాయిలో పథకాలు సమర్థంగా అమలు చేయాలంటే క్రింది అంశాలపై అవగాహన శిక్షణ అవసరమని రమణ అన్నారు. సోమవారం మణుగూరు మండలం గుట్ట మల్లారం రైతు వేదిక నందు మణుగూరు ,అశ్వాపురం, కరకగూడెం , పినపాక మండలాల మెట్ల, ఫీల్డ్ అసిస్టెంట్, టి ఏ లకు అవగాహన ,శిక్షణ తరగతులు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిజిటల్ సేవలను ప్రజలకు చేరవేయడం. డేటా సేకరణ నివేదికల నాణ్యత,కేంద్ర రాష్ట్ర పథకాలు (అర్హతలు, దరఖాస్తు విధానం)పై అవగాహన కలిగి ఉండాలి.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఫీల్డ్ వర్క్ నైపుణ్యాలు ఇంటింటి సర్వే విధానం సమస్యల గుర్తింపు ప్రజలతో మంచి సత్స సంబంధాలు కలిగి ఉండాలి. మొబైల్ యాప్‌లు పోర్టల్‌ల వినియోగం ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, అప్లోడ్స్ ఆధార్ బ్యాంకు లింకేజ్ ప్రక్రియ డాక్యుమెంటేషన్ రిపోర్టింగ్ డిజిటల్ నైపుణ్యాలు కలిగి ఉండాలి.రోజువారీ ఫీల్డ్ రిపోర్టులు ఫోటోలు, జియో-ట్యాగింగ్ సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి అలాగే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత పనిచేయాలని అన్నారు.

**ఎన్ఎంఎంఎస్, ఏపిపి ,యుక్తధార పై శిక్షణ తరగతులు:** గ్రామీణ ఉపాధి పనులు పారదర్శకంగా, సక్రమంగా జరిగేందుకు ఎన్ ఎం ఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) ఎ పి పి యుక్తధారపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు.ఉపాధి పనుల్లో హాజరు ని డిజిటల్ గా నమోదు చేయడం ఫేక్ హాజరు, అవకతవకలు నివారించడంప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ యూజర్ ఐడి, పాస్‌వర్డ్ వినియోగం మస్టర్ రోల్ ఎంపిక పని ప్రదేశం ఎంపికతేదీ ఆధారంగా మస్టర్ ఓపెన్ చేయడం.హాజరు నమోదు.ఉదయం సాయంత్రం ఫోటో అప్లోడ్ జియో ట్యాగింగ్ ప్రాముఖ్యత టెక్నికల్ సమస్యలు,నెట్‌వర్క్ సమస్యలులొకేషన్ ఎర్రర్లు ఫోటో అప్లోడ్ విఫలం అయితే పరిష్కారం ఒకే చోట నుంచే హాజరు.తప్పుడు హాజరుకు శిక్షలుయుక్తధార యాప్ ఉద్దేశ్యం ఆస్తుల మ్యాపింగ్ చెరువులు, రోడ్లు, నాట్లు, భవనాలు లొకేషన్ పాయింట్ క్యాప్చర్ డేటా ఎంట్రీ పనుల వివరాలు నమోదు ఫోటోలు, కొలతలు అప్లోడ్ డిపార్ట్‌మెంట్ కన్వర్జెన్స్ఎంజీ ఎం ఆర్ఈజీఎస్ పంచాయతీ, వ్యవసాయ శాఖ పనుల లింక్ఒకే పనికి డూప్లికేషన్ నివారణ ఫీల్డ్ ప్రాక్టీస్ ప్రత్యక్షంగా ఫీల్డ్‌లో మ్యాపింగ్ తప్పులు సరిదిద్దడం లాంటి పై అవగాహన కలిగి ఉండాలన్నారు.వీడియో కాన్ఫిరెన్స్ లో వివిధ మండలాలలో నుంచి అధికారులు రైతుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రమణ (డి ఆర్ డి ఓ ఆఫీస్) ఎ పి డి, రాజు, సందీప్ , అసిస్టెంట్లు టి ఏ లు పంచాయతీ కార్యదర్శులు రైతులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని బాలెంలలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ కళాశాలలో బీఏ(హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్),బీకాం(జనరల్), బీఎస్సీ( మ్యాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, డాటా సైన్స్), బీఎస్సీ( బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ), బీఎస్సీ(మైక్రో బయాలజీ,జువాలజీ, కెమిస్ట్రీ) గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలు సంబంధిత సర్టిఫికెట్స్ తో ఈ నెల 15వ తేదీ నుండి కళాశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అడ్మిషన్స్ కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.టీసీ, ఎస్ఎస్సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, దోస్త్ ఐడితో ఆసక్తిగల విద్యార్థినిలు కళాశాలలో హాజరు కావాలని కోరారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681లో సంప్రదించవచ్చని తెలిపారు.

# విద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్**

**వలిగొండ, ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
మండలంలోని జాలుకాలువ గ్రామానికి చెందిన రాజుకు ప్రమాదవశాత్తు కాలు గాయం కావడంతో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి వైద్య ఖర్చు నిమిత్తం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల మంజుల సందీప్, బిజెపి నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల భయం లేకుండా రెచ్చిపోతున్న దొంగలు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):
కొండమల్లేపల్లి పట్టణంలో హద్దు అదుపు రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు. జనావాసాలు, సిసి కెమెరాలు, పోలీసుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ తాళం వేసే ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని దుండగులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. పట్టణ కేంద్రంలోని సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్న కోట్ల కృష్ణయ్య తండ్రి శ్రీనయ్య విద్యుత్ లైన్ మెన్ రెండు రోజుల క్రితం తన ఇంటికి తాళం వేసి హైదరాబాదులో పని ఉన్నందున వెళ్లారు. తిరిగి సోమవారం ఉదయం 9 గంటలకు వచ్చి చూడగా తన ఇంటి తలుపు తాళం పగలగొట్టి బీరువాలో దాచిన 6.5 తులాల బంగారు ఆభరణాలను ఎవరో గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో దొంగిలించుకుని పోయారు.తిరుమల నగర్ చెందిన కర్రే ఆనంద్ తండ్రి గాబ్రియల్ ప్రైవేటు టీచర్ తిరుమల నగర్ లో తన ఉంటున్న ఇంటికి తాళం వేసి ఏప్రిల్ 9 తేదిన భార్యాభర్తలు చెన్నైకి వెళ్లారు. అనంతరం తిరిగి సోమవారం ఉదయం 4 గంటలకు వచ్చి చూడగా వారి ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి బీరువాలో దాచిన 75 వేల రూపాయలను గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో



దొంగిలించుకు పోయారని పోలీసులక ఫిర్యాదు చేశారు. సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనాలు జరిగిన ఇండ్లను పరిశీలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. పట్టణంలో వరుస దొంగతనాలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత పకడ్బందీగా దొంగతనాలు జరుగుతున్నాయంటే రాత్రి వేళ పోలీసుల భద్రతపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పోలీసు భద్రత పెంచాలని ఇలాంటి చోరీలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

**బీసీటీయు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి**

**సూర్యాపేట(జనంసాక్షి):**
దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మాజీ సీఎం దివంగత బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని బీసీటీయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి విపి సింగ్ ప్రభుత్వ హయాంలో మండల్ కమిషన్ నివేదికను సిఫార్సులను ఆమోదించిందని తెలిపారు.అనంతరం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఓబీసీలకు దేశవ్యాప్తంగా అమలు కావడం లేదని తెలిపారు.తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ లో చేర్చి దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరగాలంటే రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.పాలకులు మారుతున్న కానీ బీసీల జీవన విధానంలో మార్పులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ నాయకులు జ్యోతుల చంద్రశేఖర్,దొంగరి మహేష్ మాట్లాడుతూ జనాభాలో సింహభాగం ఉన్న బీసీలకు ధామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీటియు జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల దేవరాజ్, కోశాధికారి మండవ సైదులు, గౌరవ అధ్యక్షులు పోతురాజు నరసయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్, సూర్యం గౌడ్, శ్రీధర్ గౌడ్, మన్నూరి నాగన్న, రామకృష్ణ, పిల్లుట్ల శ్రీహరి, మట్టపల్లి సైదులు, చిత్తలూరు శ్రీనివాస్, లింగాల రవి, లింగాల శ్రీను, చిత్తలూరి యాదగిరి, చిత్తలూరి శ్రీనివాస్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలి

**నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, ఏప్రిల్ 13(జనంసాక్షి ):** గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై మండల అధికారులు మరియు ప్రజా ప్రతి నిధు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధ్యతలు చేపట్టిన సర్పంచులు తమ తమ గ్రామాలలో క్షేత్రస్థాయి లో పర్యటించి మౌలిక వసతులు మరియు ప్రజల అవసరాలను సమగ్రంగా గుర్తించాలని సూచించారు. పంచాయతీ ఆదాయం మరియు బడ్జెట్‌కు అనుగుణం గా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా ముందస్తు



ప్రణాళికతో పని చేయాలని అధికారులకు సూచించారు.



ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను 15 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ పార్వతి , తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి,సర్పంచులు, అన్ని విభాగల అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్షణకు 'రహదారి'.. సేవకు 'సారథి':గుంతలు పూడ్చిన ఖాకీ

**ప్రజల ప్రాణమే సీఐ బాలకృష్ణ లక్ష్యం**

ఖమ్మం, (జనంసాక్షి) :
పోలీసు అంటే కేవలం చట్టం అమలు చేసే అధికారి మాత్రమే కాదు.. ఆపద రాకముందే మేల్కొలిపే ఆప్తమిత్రుడు అని నిరూపించారు టూ టౌన్ సీఐ బాలకృష్ణ. రోడ్డుపై ఉన్న గుంతలను కేవలం మట్టి దిబ్బలుగా చూడకుండా, అవి అమాయక ప్రాణాలను బలితీసుకునే 'మృత్యు పాశాలు' అని ఆయన గుర్తించారు. అందుకే, అధికారిక హోదాను పక్కన పెట్టి, సామాజిక బాధ్యతను భుజానికెత్తుకొని మట్టిని మోశారు. గుంతలను పూడ్చారు.

**నిశ్శబ్ద విప్లవం.. సేవా పథం**

నగరంలోని సరిత క్లినిక్ సెంటర్ రోడ్లు గుంతలమయంగా మారి వాహనదారులను వణికిస్తున్నాయి. మున్సిపల్ యంత్రాంగం స్పందించే వరకు వేచి చూస్తే మరికొన్ని ప్రమాదాలు జరుగుతాయని భావించిన సీఐ బాలకృష్ణ, తనే స్వయంగా రంగంలోకి దిగారు. సిబ్బందిని, స్థానికులను సమన్వయం చేస్తూ, ఒక నాయకుడిలా ముందుండి ఆ ప్రమాదకర గొయ్యిలను పూడ్చివేయించారు. ఆయన పార పట్టి పని చేస్తుంటే, పోలీసు అంటే భయం కాదు.. భరోసా అనే భావన అక్కడి వారిలో కలిగింది.

**మనసున్న అధికారి.. మాటలో మానవత్వం**

ఈ సందర్భంగా ఆయన చెప్పిన మాటలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. "మేము నేరస్థులనే కాదు.. ప్రమాదాలను కూడా అరికట్టాలనుకుంటున్నాం. రోడ్డుపై ఒక వ్యక్తి సురక్షితంగా తన ఇంటికి చేరుకున్నప్పుడే మా డ్యూటీకి పూర్తి సార్థకత దక్కుతుంది. ప్రాణం పోయాక విచారించడం కంటే, ప్రాణం పోకుండా జాగ్రత్త పడటమే మిన్న" అని ఆయన మనసు విప్పి చెప్పారు.

**ప్రశంసల నిరాజనం**

రాత్రి వేళల్లో ప్రాణాపాయం తప్పడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. రోడ్డుపై వెళ్లే వారిని ఆపి, "మీ కుటుంబం మీ



కోసం ఇంటి దగ్గర ఎదురుచూస్తోంది.. జాగ్రత్తగా వెళ్లండి" అని ఆయన చెప్పిన మాటలు ఎంతో మందిని కదిలించాయి. ఒక అధికారి తలచుకుంటే సమాజంలో మార్పు ఎంత త్వరగా వస్తుందో ఆయన చేసి చూపించారు. పోలీస్ అంటే కేవలం లాఠీ ఝుళిపించడమే కాదు, అవసరమైతే గడ్డపార పట్టి ప్రజా సేవలో భాగస్వామ్యం కావొచ్చని నిరూపించిన సీఐ బాలకృష్ణకు ప్రతి ఒక్కరూ హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా పోలీస్ వ్యవస్థపై గౌరవాన్ని అమాంతం పెంచేసింది.



## పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలదే

### మున్సిపల్ కార్మికులు డ్రైనేజీల్లో,రోడ్డుపై ఉన్న చెత్తా చెదారాన్ని వెంటనే తొలిగించాలి

### 12వ వార్డు డ్రైనేజీని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర, ఏప్రిల్ 13 (జనంసాక్షి):
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రజలకు సూచించారు.సోమవారం మధిర పట్టణంలోని 12 వార్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను చైర్మన్ సుజాత, ఆ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన,రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలిగించాలని అధికారులను ఆదేశించారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరు సహకరించాలన్నారు.చెత్తను రోడ్లు,డ్రైనేజిల్లో పడేయకుండా మున్సిపల్ వాహనాల్లో వేయాలన్నారు.పరిసరాల పరిశుభ్రతతోనే అరోగ్యంగా ఉంటారన్నారు.అనంతరం మున్సిపల్ కార్మికులతో మాట్లాడి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ,మేస్త్రి నరేష్,స్థానిక నేతలు మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించండి

**○ ఆర్టీసి ఆధ్వర్యంలో ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం**

**భద్రాచలం ఏప్రిల్ 13 (జనంసాక్షి)**




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆర్టీసీ భద్రాచలం డిపో వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని మద్యం మత్తులో, అతివేగంగా వాహనాలు నడపకూడదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపద్దని స్లోగన్స్ ఇస్తూ భద్రాచలం డిపోలోని ఆర్టీసీ ఉద్యోగులందరూ బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. డిపో మేనేజర్ జంగయ్య, సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిరుపతి, డిపో మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాజు, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఎవ్వరు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని మద్యం మత్తులో, సెల్ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ఏ వాహనదారులైన తగు జాగ్రత్తతో వాహనాన్ని నడిపినట్లైతే, ఎటువంటి ప్రమాదాలు జరగవని ఆయన అన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

### లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న సాంఘిక విప్లవ మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల పూలమాలంకరణ బహిరంగ సభలు ర్యాలీలు అన్నదాన కార్యక్రమాలు ఆసుపత్రిలలో పండ్లు పంపిణీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అంబేద్కర్ వాదులకు లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**మధిర, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ రామయ్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ సిఐ రమేష్ , రూరల్ సిఐ మధు , టౌన్ బతి నవిత హాజరై ర్యాలీని ప్రారంభిస్తూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యం ప్రాణనష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు.మధిర డిపో నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మధిర పట్టణంలోని వైయస్సార్ సెంటర్ వరకు భారీ స్థాయిలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు రోడ్డు నియమాలను ఖచ్చితంగా పాటించడం, అతివేగం నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగించాలనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించేలా కృషి చేశారు.

# నేషనల్ హైవే ఆక్రమణలపై నోటీసులు

**మూడు రోజుల్లోగా ఆక్రమణలు తొలగించాలి**

**చంద్రుగొండ, ఏప్రిల్ 13( జనంసాక్షి ):**



నేషనల్ హైవే పై ఆక్రమణలను తొలగించాలని కోరుతూ సంబంధిత షాపుల యజమానులకు నోటీసులు జారీ చేశారు. నేషనల్ హైవే అథారిటీ సంబంధిత అధికారులు చంద్రుగొండ లో డ్రైనేజీలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని వాటిని మూడు రోజుల్లోగా తొలగించాలని లేనిపక్షంలో తామే తొలగించాల్సి ఉంటుందని నోటీసులు జారీ చేయటం జరిగింది. నేషనల్ హైవే105 చదరపు కిలోమీటర్ల నుంచి 845 చదరపు కిలోమీటర్ల వద్ద ఉండగా ఈ ప్రాంతాల్లో డ్రైనేజీలను ఆక్రమించి రోడ్డును సైతం వాడుకుంటున్న విషయాన్ని సంబంధిత యాజమాన్లకు తెలియజేస్తూ నోటీసులు జారీ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పన్నారు. ఈ విషయంపై మండల కేంద్రంలో సర్వత్ర చర్చించుకోవడం వాటిని తొలగించాలా వద్దా అనే విషయంలో ఒక నిర్ణయానికి రాలేక ప్రస్తుతానికి డ్రైనేజీ దాటి ముందుకు వచ్చిన ఆక్రమణలు సరి చేసే పనిలో దుకాణదారులు దృష్టి సారించారు. ఏది ఏమైనా నేషనల్ హైవే అథారిటీ తీసుకుంటున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని ప్రజానీకం అంటున్నారు. పనిలో పనిగా డ్రైనేజీలు పూర్తిగా నిండుకొని వర్షపు నీరు ఉండటం ద్వారా దుర్వాసన వెదజల్లుతూ దోమల వ్యాప్తి జరిగి వివిధ రోగాలకు కారణం అవుతున్నాయని డ్రైనేజీలను సైతం శుభ్రపరచాలని మండల ప్రజానీకం కోరుతున్నారు.

# మెడికుంట చెరువుకు మళ్లీ జీవం

**○ అభివృద్ధి పనులకు శ్రీకారం**

**○ సుమంత్ వినతికి స్పందించిన ఎమ్మెల్యే.. అధికారులకు అంచనాల ఆదేశం**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలోని మెడికుంట చెరువు అభివృద్ధికి చర్యలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి కీలకమైన ఈ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ నాయ కుడు దుద్దుకూరి సుమంత్ చేసిన విజ్ఞప్తిపై వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వెంటనే స్పందిం చారు. చెరువు పరిస్థితిని పరి శీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అంతేకాక, అభివృద్ధి పనులపై వివరాలతో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌కు లేఖ పంపిం చారు. ఈ నేపథ్యంలో ఖమ్మం ఇరిగేషన్ కార్యాలయం లో సుమంత్, చీఫ్ ఇంజనీర్‌ను కలిసి చెరువు అభివృద్ధి అవసరాలను వివరించారు. దీనిపై స్పందించిన అఇ, సంబంధిత అధికారులకు అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువు శుభ్రపరిచే పనులు, బండ్ బల పరిచే చర్యలు, లైటింగ్ ఏర్పాటు, బతుకమ్మ ఘాట్ నిర్మాణం, వాకింగ్ పథాలు, చెరువు నుంచి స్మశాన వాటికకు రహదారి, ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి పను లను చేపట్టాలని ప్రతిపాదించారు. ఈ పనులు పూర్తైతే గ్రామ ప్రజలకు వినోదం, సౌకర్యం కలగడమే కాకుం డా, చెరువు పరిసరాలు ఆకర్షణీయం గా మారను న్నాయి. ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని సుమంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన ఎమ్మెల్యే, అధి కారులు, గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

